TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 24 బుధవారం, ఫిబ్రవరి 18, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## భారత్‌తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో

# పోటీపడుతున్నాం

- హైదరాబాద్ హైటెక్స్‌లో బయో ఆసియా సదస్సును ప్రారంభించిన సీఎం రేవంత్
- లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగ నిపుణులను సత్కరించిన సీఎం
- జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును బ్రూస్ లెవిన్‌కు అందించిన రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్ :** గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. 23 సంవత్సరాల క్రితం బయో ఆసియా ప్రారంభమైనప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదని, ప్రస్తుతం ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా మారిందని అన్నారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరగుతున్న బయో ఆసియా సదస్సును రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పలు సంస్థలతో ఒప్పందాలు జరగనున్నాయి.తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం : లైఫ్ సైన్సెస్, ఫార్మా, మెడ్ టెక్ రంగాల వేదిక అయిన బయో ఆసియా సదస్సు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఫార్మా, లైవ్ సెన్సెస్ రంగంలో దేశ విదేశాలకు చెందిన సీఈఓలు శాస్త్రవేత్తలు, నిపుణులు సమ్మిట్‌లో పాల్గొన్నారు. ముందస్తు విజన్, ప్రభుత్వ పాలసీలతో రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో 73 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యమని, భారత్‌తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీపడుతున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలలో మీరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచింది. రెండేళ్లలో జీవవిజ్ఞాన రంగంలో రూ.73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు. ఇటీవల దావోస్‌లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ ప్రకటించాం. ప్రపంచస్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో' ప్రారంభించాం. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యం. భారత్ తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీప డుతున్నాం. సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదాం. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టి జీసీసీలను స్థాపించాలి. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, యువత మీ విజయ భాగస్వాములుగా ఉంటారు. హైదరాబాద్ ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుంది. తెలంగాణ ఎదుగుదలలో మీరూ భాగస్వాములు కండి"- రేవంత్ రెడ్డి, సీఎంప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెడికల్ టూరిజం పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తోందని, అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నందున 40 దేశాలకు పైగా ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు."ఫార్మా రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. హైదరాబాద్ కేంద్రంగా 14 బిలియన్ వ్యాక్సిన్ల ఉత్పత్తి. ప్రపంచ ఉత్పత్తిలో మూడో వంతు ఇక్కడే తయారవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోంది. తెలంగాణ బలం పరిశోధన, ఆవిష్కరణ కేంద్రాలకే పరిమితం కాదు. గ్లోబల్ హెల్త్ కేర్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ నిలుస్తోంది. 40 దేశాలకు పైగా ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్ వస్తున్నారు. మెడికల్ టూరిజం పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తోంది. సంక్లిష్ట హృద్రోగ, ఐవీఎఫ్, మోకీళ్ల మార్పిడి చికిత్సలు జరుగుతున్నాయి. అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నాయి."- శ్రీధర్‌బాబు, మంత్రిపలు సంస్థలతో పెట్టుబడులకు ఒప్పందాలు : ప్రపంచస్థాయిలో ఔషధాల సరఫరా, లైఫ్ సైన్సెస్‌లో పరిశోధనలు, రోగులకు అందించే చికిత్స, ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని క్లీనికల్ ట్రయల్స్?ను వీలైనంత మేరకు ఎలా తగ్గించొచ్చనే దానిపై చర్చలుండనున్నాయి. పలు ఔషధ కంపెనీలు, అంకుర పరిశ్రమలు ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేశాయి. పెట్టుబడిదారులు ఈ స్టాళ్లను సందర్శించి నచ్చిన వాటిలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుంది. బయోఫార్మాస్యూటికల్స్, డిజిటల్ హెల్త్, మెడికల్ డివైసెస్, అడ్వాన్స్ డ్ థెరపీలపై ఆధునిక చికిత్సల గురించి ఇందులో చర్చిస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పలు సంస్థలతో పెట్టుబడులకు ఒప్పందాలు జరగనున్నాయి. అమ్జెన్, సనోఫి, ఎలి లిల్లి సంస్థల ముఖ్య ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు.

## ఏఐ సమ్మిట్‌లో నిర్వహణ లోపం వల్ల

# దేశానికి తలవంపులు



**న్యూ ఢిల్లీ :** 'భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఐదు రోజులపాటు జరగాల్సి ఉంది. అయితే మొదటి రోజైన సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ కేవలం ఫోటోలు ఇవ్వడం కోసం అకస్మాత్తుగా అక్కడకు రావడంతో, వ్యవస్థాపకులు, ప్రదర్శకులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మోదీ రాకతో ఏర్పడిన ఈ గందరగోళం వల్ల డిజీ యాత్ర దారుణంగా విఫలమైంది. ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులు దొంగతనానికి గురయ్యాయి. ఎగ్జిబిటర్స్?కు కనీసం ఆహారం, నీరు అందించలేదు. చివరకు ల్యాప్?టాప్?లు, వ్యక్తిగత ఎలక్ట్రానిక పరికరాలను, బ్యాగ్?లను కూడా నిషేధించారు. డిజిటల్, యూపీఐ చెలింపులకు బదులుగా కేవలం నగదు రూపంలో మాత్రమే పేమెంట్స్ స్వీకరించారు. స్టార్టప్ ఫౌండర్ల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసి కూడా, వారికి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారు. మోదీ సర్కార్ అసమర్థత కారణంగా మన దేశ అంతర్జాతీయ స్థాయిలో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం"అని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఇలాంటి భారీ స్థాయి డిజిటల్, టెక్ సమ్మిట్‌లను ఎలా నిర్వహించాలో ఏటా నిర్వహించే బెంగళూరు టెక్ సమ్మిట్ (బీటీఎస్)ను చూసి మోదీ సర్కార్ నేర్చుకోవాలని ఆయన సూచించారు.సమ్మిట్ మోదీ ఫోటో షూట్‌లా మారిపోయింది!కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. "ఏఐ సమ్మిట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఫోటో షూట్‌లా మారిపోయింది. ఇందుకోసం ప్రధాన హాల్‌ను ఖాళీ చేయించారు. భద్రతా సిబ్బంది సమ్మిట్‌కు వచ్చిన వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఫౌండర్లు తమ వస్తువులు పోయాయని ఫిర్యాదు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు కట్టి స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న వారిని అక్కడి నుంచి గెంటేశారు" అని ఆరోపించింది.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా

# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్( , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు.కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీ ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు.

# కాంగ్రెస్ దాడులకు దిగింది

## : ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి17 :** మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ దాడులకు దిగిందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ నేతలు (మంగళవారం) ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారి లో బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీంపట్నం ఎన్నిక స్టే అంశంపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో పాటు, పార్టీ నాయకులపై కాంగ్రెస్ గుండాల రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకు న్నా, కౌన్సిలర్లు చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకొని వాయిదా వేయడం దుర్మార్గమైన చర్య అని అభిప్రాయపడ్డారు. కొందరు పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి, అన్యాయాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపైనే లాఠీచార్జీకి దిగడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఫైర్ అయ్యారు.న్యాయం కోసం నిరసనకు దిగిన ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పైనే కేసులు బనాయిస్తామని బెదిరించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. అటు జనగామలోనూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్‌కి మద్దతు తెలుపుతూ చేయి ఎత్తిన దళిత మహిళా కౌన్సిలర్ పట్ల కాంగ్రెస్ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించడం చాలా దారుణమని అన్నారు. పంచాయతీ ఎన్నికల నాటి నుంచి మున్సిపల్ ఎలక్షన్స్ దాకా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో అడుగడుగునా అరాచక పర్వాన్ని సాగిస్తున్న అధికార కాంగ్రెస్‌కి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.




## ఇంటర్ హాల్‌టికెట్లు

# విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 :** ఇంటర్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు ఈ నెల 18న విడుదలకానున్నాయి. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇంటర్ బోర్డు కాలేజీ లాగిన్‌లో పొందుపరుచనున్నది. ఈ నెల 20న విద్యార్థులు/ తల్లిదండ్రుల రిజిస్టర్డ్ వాట్సాప్‌నకు హాల్‌టికెట్లను పంపిస్తా రు. బోర్డు వెబ్‌సైట్‌లోను హాల్‌టికెట్లను పొందుపరుస్తారు. విద్యార్థులు కాలేజీ లాగిన్ ఐడీ, ఇంటర్ వెబ్‌సైట్, వాట్సాప్‌నకు పంపించిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లపై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా పరీక్షకు అనుమతిస్తారు. పేరు, ఫొటో, సబ్జెక్టుల్లో తప్పులు దొర్లితే కాలేజీ ప్రిన్సిపాళ్లను సంప్రదించి సవరించుకునే అవకాశం కల్పించారు. ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్‌కోడ్‌ను ముద్రిస్తున్నారు. పరీక్షకేంద్రం రూట్‌మ్యాప్‌తో అనుసంధానించారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జరుగుతాయి. 9,96,529 మంది పరీక్షలకు హాజరుకాబోతున్నారు.

# ఐబొమ్మ రవికి షరతులతో

# కూడిన బెయిల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మూవీ పైరసీ కేసులో ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రోజూ సీసీఎస్ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. కోర్టులో పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని, దేశం విడిచి వెళ్లొద్దని ఆంక్షలు విధించింది. రవి ఇంటర్‌నెట్ వినియోగంపై కోర్టు పూర్తి స్థాయిలో ఆంక్షలు విధించింది. అతడు ఎలాంటి ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది.కాగా, రవి సినిమా పైరసీ, కాపీ రైట్, ఐటీ యాక్ట్‌తో పాటు మనీ లాండరింగ్ సహా.. మొత్తం ఐదు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతడు రెండు రకాలుగా సినిమా ప్రింట్‌లను కొనుగోలు చేసేవాడు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించేవాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు.




# త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తా



**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. జీహెచ్ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలు సూచించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం సమీక్ష జరిపారు. పీపీపీ విధానంలో నిర్మాణాలు : హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అవసరమైన చోట పీపీపీ విధానంలో స్కైవాక్‌లు నిర్మించాలని తెలిపారు. నెక్లెస్‌రోడ్ రైల్వేస్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఆదాయానికి గండి పడకుండా చర్యలు : ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికోసారి ఫీజు వసూలు చేయాలని అన్నారు.పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి : నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని అధికారులకు సూచించారు. త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తానని వెల్లడించారు. రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పొద్దున్నే ఫీల్డ్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం రేవంత్? రెడ్డి సమీక్ష జరిపారు.

# ప్రధాని మోదీకి ఏఐ స్మార్ట్ కళ్లద్దాలు

## - ఇవి చూస్తాయ్, వింటాయ్, అర్థం చేసుకుంటాయ్!



**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొత్త కళ్లజోడును టెస్ట్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో ఇప్పుడా కళ్లజోడు హాట్ టాపిక్‌గా మారింది. అది సాదాసీదా కళ్లజోడు కాదు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫీచర్లను రంగరించి దాన్ని ప్రత్యేకంగా తయారు చేశారు. ఫిబ్రవరి 16 (సోమవారం) నుంచి దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా - ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఈ కళ్లజోడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రధాని మోదీ ధరించాక, దీని గురించి తెలుసుకునేందుకు క్యూ కట్టే జనం సంఖ్య పెరిగిపోయింది. సర్వమ్ కేజ్ అనే పేరును కలిగిన ఈ స్మార్ట్ కళ్లద్దాలపై పూర్తి వివరాలతో కథనమిది.'సర్వం ఏఐ' స్టాల్‌లో మోదీఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సును సోమవారం సాయంత్రం దిల్లీలోని భారత్ మండపంలో ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐ ఉత్పత్తుల స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు ఏఐ ఉత్పత్తుల పనితీరు, ఫీచర్ల గురించి కంపెనీల ప్రతినిధులను ప్రధాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే బెంగళూరుకు చెందిన ప్రముఖ స్టార్టప్ సర్వం ఏఐకు చెందిన స్టాల్‌లోని ఉత్పత్తులను మోదీ పరిశీలించారు. ప్రధాని ధరించిన సర్వమ్ కేజ్ ఏఐ కళ్లజోడు ఈ స్టాల్‌లోనిదే. దీన్ని భారత ప్రధాని ధరించిన, పరిశీలించిన వీడియోను స్వయంగా సర్వం ఏఐ కంపెనీ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ వీడియో తీసి ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దీంతో అది వైరల్‌గా మారింది.

## ఉపాధ్యాయుడనిగా మారిన జిల్లా అధికారి.

**- జిల్లా విద్యాశాఖాధికారి యం గోవిందరాజు**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. ముడుమాల గ్రామం.మంగళవారం.కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాలను జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను, ఉపాద్యాయుల హాజరు,విద్యార్థుల హాజరు, ఎఫ్ ప్లాస్మాక్. టెస్ట్.-1 ఌ 2 ఫలితాలు, ఏఐ ఎక్సెల్ ల్యాబ్. సీసీటీవీ వాటర్ ప్లాంట్.తరగతి గదులను, పాఠశాల ప్రాంగణం తదితర విషయాలను పరిశీలించి అభినందించి ఆదర్శ పాఠశాలగా తయారు చేశారు అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధనరెడ్డి, జిల్లా మద్యాహ్న భోజన ఇంచార్జీ యాదయ్య శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాద్యాయులు భారతి,రవికుమార్, శిరీష,సోఫి పాల్గొన్నారు

# అంతర్జాతీయ వేదికపై భారత పతాకం రెపరెపలు

**- అబుదాబిలో ఓపెన్ మాస్టర్స్ క్రీడల్లో రెండు బంగారు పతకాలు**

**- 3000 మీటర్లు, 1500 మీటర్ల పరుగుల్లో సత్తా చాటిన డాక్టర్ కొలన్ జగజ్జీవన్ రెడ్డి**

**హైదరాబాద్ మన మహతి న్యూస్ ఫిబ్రవరి 17:**
ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీల్లో నిలబడటం ఒక్కటే పెద్ద సవాలు కాగా, అందులోనే రెండు విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించడం అరుదైన ఘనతగా నిలుస్తోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబిలో ఎమిరేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ మాస్టర్స్ గేమ్స్--2026లో భారతదేశానికి చెందిన అంతర్జాతీయ అథ్లెట్ డాక్టర్ కొలన్ జగజ్జీవన్ రెడ్డి 3000 మీటర్లు, 1500 మీటర్ల పరుగుపందాల్లో మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఫిబ్రవరి 6న ప్రారంభమైన ఈ క్రీడా మహోత్సవంలో 148 దేశాలకు చెందిన సుమారు 27 వేల మంది క్రీడాకారులు పాల్గొనగా, తీవ్ర పోటీ మధ్య ఆయన




ప్రదర్శించిన పట్టుదల, స్థైర్యం ప్రత్యేకంగా నిలిచింది. ౧ గత విజయాల జాడలోనే కొత్త రికార్డు: ఇప్పటికే 2024లో అమెరికాలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆయన, అదే ఆత్మవిశ్వాసంతో అబుదాబి వేదికపై మరోసారి ప్రతిభ చాటుతూ దేశానికి కీర్తి తీసుకువచ్చారు. ౧ దేశ గౌరవమే లక్ష్యం: భారత పతాకం ఎగురవేయడం ప్రతి క్రీడాకారుడి కల కాగా, స్వర్ణ పతకాలతో దేశానికి గౌరవం తేవడం గర్వకారణమని డాక్టర్ జగజ్జీవన్ రెడ్డి పేరొన్నారు; రాబోయే రోజుల్లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి దేశ ప్రతిష్ఠను మరింత పెంచాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# గుడెబల్లూర్. నుండి మహబూబ్నగర్ మధ్య కేంద్ర ప్రభుత్వం 3.175 కోట్ల రూపాయలతో ఎన్హెచ్ 167. విస్తరణకు.ఆమోదముద్ర తెలిపింది.

**- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య.**

**మన మహతి.న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, రవాణా వ్యవస్థ విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ,మహారాష్ట్ర, గుజరాత్ లో దాదాపు 11 వేల కోట్ల విలువైన పలు రహదారులు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది అని అన్నారు. ఇందులో భాగంగా మన తెలంగాణలోని హైదరాబాద్ నుండి పనాజీ ఎకనామిక్ కారిడార్ లో భాగమైన గుడెబల్లూరు నుండి మహబూబ్నగర్ మధ్య 3,175 కోట్ల రూపాయలతో ఎన్హెచ్ 167 విస్తరణకు ఆమోదముద్ర తెలిపిందని అన్నారు. దాదాపు 80 కిలోమీటర్ల ఈ రహదారిని 3175 కోట్ల వ్యయంతో నాలుగు వరసల రహదారిగా విస్తరించనున్నారని అన్నారు. ఈ రోడ్డు పూర్తయితే రవాణా వ్యవస్థ మెరుగుపడి ఈ ప్రాంతము అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వము ఈ రోడ్లకు నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ వారు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణను మరింత అభివృద్ధి చేయడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వము ముందుంటుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు,420 హామీలను అమలుపరిచేందుకు చొరవ చూపాలని అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ



కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరం నుంచి 2025 వరకు దాదాపు 8 కోట్ల రూపాయల ను 15వ ఫైనాన్స్ నిధుల నుండి ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇంతవరకు ప్రభుత్వం నుండి రావలసిన నిధులు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, కల్లూరు నాగప్ప, దేవరటి నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి కురువ హనుమంతు,కావలి వెంకటేష్, కౌన్సిలర్ టప్ప కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్ నగేష్, కావలి సత్యనారాయణ,అంజన్ కుమార్, ఆంజనేయులు, బ్యాటరీ రాజు, హనుమంతు, కథలప్ప, బాలప్ప తదితరులు పాల్గొన్నారు

## మాగనూర్ లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ దవఖానాలో రోగులకు. పండ్లు.బ్రెడ్ పాలు పంపిణీ.**





**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గంలో.మాగనూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టినరోజు వేడుకలను మాగనూరు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది కేసీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి అదే విధంగా బస్టాండ్ ఆవరణలో కేక్ కటింగ్ చేయడం మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్ పాలు పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది పార్టీ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వాళ్ళు భగవంతుని ప్రార్థించారు ఇట్టి కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ అశోక్ గౌడ్ సీనియర్ నాయకులు డీజిల్ సాయిబన్న ,ఉద్యమకారుడు పూల రాములు మాగనూరు మండలం యువజన అధ్యక్షులు పల్లె మారెప్ప, గారెలఅశోక్ గౌడ్ ,గజపతి, వాకిటి రాజు, ఐడిసి మారెప్ప, సుల్తాన్ ఈశ్వర్ ,సమీర్, రవి, నవీన్, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో 5.స్థానం 6 స్థానం పొంది ప్రశంస పత్రాలు అందుకున్న విద్యార్థులు.

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు.పి ఈ టీ బి.గోపాలం**

**మన మహతి న్యూస్ ప్రతినిధి.యాదాద్రి భువనగిరి జిల్లా**
షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 16 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం లో జరిగిన 45వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలలో, తెలంగాణలోని 33 జిల్లాల బాలికల జట్లు పాల్గొనగా, నారాయణపేట జిల్లా, మహబూబ్నగర్ జిల్లా బాలికల జట్లు పాల్గొని, క్రీడల్లో ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో 5వ స్థానం, ఆరవ స్థానం పొంది ప్రశంసా పత్రాలు పొందినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోచ్ బి .గోపాలం తెలిపారు. నారాయణపేట జిల్లా బాలికల జట్టులో:- సంగీత, సమత, తేజశ్రీ, శివాని, రేవతి, లావణ్య, మౌనిక, నందిని, ప్రణీత, దీక్షిత ప్రతిభ కనబరిచారు. అలాగే మహబూబ్నగర్ జట్టులో:-ప్రణీత, గీతిక, అర్చన, అనుష, మేఘన, జ్యోతి, హన్సిక, లాస్య శ్రీ, నాగేశ్వరి, మంజుల క్రీడా ప్రతిభను ప్రదర్శించారని, రెండు జిల్లాల బాలికల జట్ల కోచులుగా పీఈటీలు, టీ .అవంతి, జి. చంద్రకళ చక్కని పాత్ర పోషించారని వారిని బి. గోపాలం అభినందించారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో ప్రతిభ చాటిన బాలికలను, అందుకు కృషిచేసిన పిఈటిలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, తాన్



సింగ్, రమేష్ కుమార్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. అడమ్స్, బి. పుష్ప, ఫిజికల్ డైరెక్టర్ భవ్య శ్రీ జె .రవి, ఇంద్రసేనారెడ్డి విజయ మోహన్ గౌడ్ ,శ్రీహరి, బసవరాజ్, రమేష్, వెంకటేష్, అభినందించారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో

**- తాసిల్దార్ - కే.లక్ష్మీ కళ్యాణి**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విసన్నపేట న్యూస్:ఫిబ్రవరి.18**
విస్సన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు జాతీయ నిలుపురుగుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కే.లక్ష్మీ కళ్యాణి,ఎంపీపీ గద్దల మల్లయ్య, ఎంఈఓ,డాక్టర్ కె.శ్రీనివాసరావు, నులిపురుగుల మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,గ్రామ ప్రముఖులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులలో కనీస విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి.

**- మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.ఎన్.శంకర్.**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 17, మన మహతి న్యూస్ :**
మంగళవారం రోజున సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ నూతన ప్రాథమిక(కోహీర్ బేస్) పాఠశాల మరియు రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ప్రాథమిక పాఠశాల కోహిర్ బేస్ లో తరగతి వారీగా తెలుగు మరియు ఇంగ్లీష్ విషయాలను చదివించి వ్రాయించడం జరిగిందని, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని, రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కనీస నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లేదా పెంపొందించడం ఒక ముఖ్యమైన అంశం అని, విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించి,ప్రతి విద్యార్థిలో





తరగతిలో నైపుణ్యం,సామర్థ్యం పెంపొందేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు కూడా కనీసఅభ్యసన నైపుణ్యాలను, లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు రాజు,సరిత, టీచర్స్ మరియు సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యాపాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి. అడిషనల్ కలెక్టర్ మాధురి







**సంగారెడ్డి, ఫిబ్రవరి 17, మన మహతి న్యూస్ :**
ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ మాధురి సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎలాంటి తప్పిదాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలన్నారు. బిఎల్ఓలు మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈఆర్ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తయ్యేలా సహకరించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బిఎల్వో లు అంకితభావంతో పనిచేసేలా సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఎం సివిల్ సప్లై అంబాదాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మాల్ సర్కులేషన్ పత్రికల అక్రిడిటేషన్ సమస్యలపై వినతి అందించిన ప్రతినిధులు

- జిల్లాల స్థాయి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ!
- చిన్న పత్రికలకు న్యాయం జరిగే దిశగా ప్రభుత్వ స్థాయిలో చర్చలు ప్రారంభం!
- సానుకూల పరిణామంగా భావిస్తున్న జర్నలిస్టులు.



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విజయవాడ న్యూస్:ఫిబ్రవరి.18**
రాష్ట్రవ్యాప్తంగా చిన్న సర్కులేషన్ పత్రికలు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ అధికారులకు వినతి చేసిన ప్రతినిధులు సానుకూల దృక్పథంతో చర్యలు తీసుకుంటుందని సమాచార – ప్రజా సంబంధాల శాఖ డైరెక్టర్ ఎస్.విశ్వనాథన్ తెలిపారు. విజయవాడలో జరిగిన సమావేశంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (నార) ప్రతినిధులు సమగ్ర వినతిపత్రం సమర్పించి చిన్న పత్రికల సమస్యలను వివరించారు.నార ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో స్మాల్ సర్కులేటెడ్ పత్రికల ఎడిటర్లు పాల్గొని,ఇటీవల అమల్లోకి వచ్చిన ఎంపానెల్మెంట్ నిబంధనల వల్ల చిన్న పత్రికలు అక్రిడిటేషన్కు దూరమవుతున్న పరిస్థితిని వివరించారు. చిన్న పత్రికల పరిస్థితిపై ఆందోళనప్రతినిధులు వెల్లడించారు.గతంలో స్టేట్ హెడ్క్వార్టర్స్ అక్రిడిటేషన్ పొందిన అనేక చిన్న పత్రికలు కొత్త ఎంపానెల్మెంట్ విధానంతో అర్హత కోల్పోతున్నాయి.జిల్లాల వారీగా అమలవుతున్న ప్రమాణాల్లో అసమానతలు కనిపిస్తున్నాయి – చిన్న పత్రికలకు 6--7 నెలల అటెండెన్స్ కోరుతూ,పెద్ద పత్రికలకు కేవలం 3.నెలల క్లిప్పింగ్స్ మాత్రమే తీసుకోవడంజరుగుతోంది. అటెండెన్స్ నమోదు వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం వల్ల హాజరు ఉన్న రోజులు కూడా నమోదు కాకపోవడం వంటి ఫిర్యాదులు ఉన్నాయి. పబ్లికేషన్ సెంటర్లో సమర్పించిన హాజరును ప్రామాణికంగా పరిగణించకుండా ప్రతి జిల్లాలో విడిగా ఆధారాలు అడగడం ప్రాయోగికంగా కష్టసాధ్యమవుతోంది.గతంలో అమలులో ఉన్న మూడు నెలల పత్రికల సమర్పణ విధానం మార్పులతో చిన్న పత్రికలు సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేసే ప్రధాన వేదికలుగా ఉన్న చిన్న పత్రికల కొనసాగింపే ప్రశ్నార్థకంగా మారుతోంది.వినతిని స్వీకరించిన డైరెక్టర్ మాట్లాడుతూ చిన్న పత్రికల సమస్యలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సంబంధిత మంత్రి స్థాయిలో చర్చించి సాధ్యమైన పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని పేర్కొన్నారు.గతంలో స్టేట్ హెడ్ క్వార్టర్స్ లో అక్రిడిటేషన్ కలిగిన పత్రికలకు భవిష్యత్తు జాబితాల్లో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

# ముక్ ప్రజా గళం 2-వ వార్షికోత్సవ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన - రిటైర్డ్ మేజర్ సుప్రీమ కర్

- ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో యువతకి డిగ్రీలైతే ఉన్నాయి!
- ఉద్యోగాలు ఎలా సంపాదించాలో వారికి అర్థం కావడం లేదు!
- అటువంటి వారికి అర్థమయ్యేలా ఒక రీఛార్జ్ చేస్తున్నాను!
- త్వరలోనే ఒక పుస్తకము రిలీజ్ చేసి యువతకు!
- ఉద్యోగ కల్పన ఎలా చేసుకోవాలో ముందుకు తీసుకురాబోతున్నాను!
- రిటైర్డ్ మేజర్ మొండితోక సుప్రీమ కర్!




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విసన్నపేట న్యూస్:ఫిబ్రవరి.18**
ముక్ ప్రజా గళం 2-వ వార్షికోత్సవ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన రిటైర్డ్ లేజర్ సుప్రీమకర్ క్యాలెండర్ ఆవిష్కరణ కొరకు వారి గ్రామం రామానగరం స్వగ్రామానికి వెళ్లి మూక్ ప్రజా గళం చైర్మన్ మెహర్ బాబా క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం రిటైర్డ్ హెడ్ మాస్టర్ మొండితోక పరమానందం సుశీల దంపతుల కుమారుడు. మేజర్ సుప్రీమ కర్ మాట్లాడుతూ బాల్యం నుండి దేశానికి సేవ చేయాలన్న ఆలోచనతో ఎన్సిసి లో చేరి ఎంతోమంది విద్యార్థులకు ఎన్సిసిలో శిక్షణ ఇచ్చానని చాలామంది స్టూడెంట్స్ దేశంలో డాక్టర్లుగా,కలెక్టర్ లాగా ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు నేను చేసిన సేవలకు మలేషియా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ కార్పెంస్కి నన్ను ఆహ్వానించారు.ఆ కార్ఫన్సులో ఆయా దేశాలు ప్రతినిధులు రీసెర్చ్ కలర్స్ పాల్గొన్నారు సైన్స్ టెక్నాలజీ పెంపొందించడం ఇతర దేశాలతో కలిసి ఆయా దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు సొసైటీ డెవలప్మెంట్ పై సదస్సు జరిగింది నా వంతు కర్తవ్యం తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలలో యువతకి డిగ్రీలైతే ఉన్నాయి కానీ ఉద్యోగాలు ఎలా సంపాదించాలో వారికి అర్థం కావట్లేదు వారికి అర్థమయ్యేలా ఒక రీఛార్జ్ చేస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే పుస్తకం రిలీజ్ చేసి యువతకు ఉద్యోగ కల్పన ఎలా చేసుకోవాలో ముందుకు తీసుకురాబోతున్నానని ఈ సందర్భంగా వివరించిన రిటైర్డ్ మేజర్ సుప్రీమకర్

# ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా మారిన హైదరాబాద్.

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు లతో కలిసి బయో ఏషియా 2026 సదస్సు లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి.







**సంగారెడ్డి,ఫిబవరి 17,మన మహతి న్యూస్ :**
మంగళవారం హెచ్ఐసిసి లో నిర్వహించిన "బయో ఏషియా 2026" ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 23 సంవత్సరాల క్రితం బయోఏషియా ప్రారంభమైనప్పుడు, హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ ,సాఫ్ట్వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదన్నారు.ఈ రోజు, హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచిందని వివరించారు.దూరదృష్టి గల నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు --- ఈ బలాల ఆధారంగా హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు, పరిశోధన, డిజైన్లో విశిష్టతకు ప్రపంచ కేంద్రంగా ఎదిగింది.గత రెండు సంవత్సరాల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో ?73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్ ను "ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్" గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి. కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ బయో ఏషియా 2026 వంటి సదస్సు లు హైదరాబాద్ కేంద్రంగా జరగడం మనకు గర్వ కారణమన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల సమిష్టి కృషి తో ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా హైదరాబాద్ మారిందన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# తిరువూరు పట్టణంలో 22.వ రోజు డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.18**
తిరువూరులో డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీ 22.వ రోజు సందర్భంగా తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధి నుండి ప్రారంభమై వాహని కాలేజీ విద్యార్థులు సెనో-టూ డ్రగ్స్ అంటూ నినాదాలతో మహిళా పోలీసులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సైకిల్ యాత్రకు సైకిల్ ర్యాలీలో పాల్గొన్న వారికి బొట్టుపెట్టి హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు తిరువూరు బైపాస్ రోడ్డు మీదగా కొత్తూరు రోలుపాడు మీదుగా చింతలపాడు లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్ వై.శాతకర్ణి,పలువురు సబ్ ఇన్స్పెక్టర్లు,పోలీస్ సిబ్బంది ప్రజలు,కాలేజీ విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

# భారత అండర్-19 టాప్ ఆర్డర్ బ్యాటర్ ఆరోన్ జార్జ్ వర్గీస్ ను సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి



**మన మహతి న్యూస్ ప్రతినిధి**
.హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో భారత అండర్-19 టాప్ ఆర్డర్ బ్యాటర్ ఆరోన్ జార్జ్ వర్గీస్ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిశారు. మంత్రిని కలిసిన జార్జ్ వర్గీస్ ను మంత్రి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. క్రికెట్లో కసి, స్వార్థంతో ఆడాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో క్రికెట్ ఆడాలని తెలిపారు.38 ఏళ్ల తర్వాత హైదరాబాద్కు వినూ మన్కడ్ ట్రోఫీని గెలిపించిన కెప్టెన్గా, ఆసియా కప్ మ్యాచ్లోనే 69 పరుగుల సాధించి రికార్డు నెలకొల్పిన వర్గీస్, భవిష్యత్లో మరిన్ని మ్యాచ్లో ఆడి భారత క్రీడా ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

# పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల తనిఖీ



**మన మహతి న్యూస్ పాల్వంచ రూరల్**
పాల్వంచ మండలంలోని పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన ప్రారంభమైంది. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు 8 బృందాలు ఏర్పాటయ్యాయి.ప్రతి సబ్జెక్టుకు 80 మార్కులతో పాటు ఫార్మేటివ్ పరీక్షలు, ప్రాజెక్టులు ఆధారంగా 20 ఇంటర్నల్ మార్కులు కేటాయిస్తారు. ఇవి సక్రమంగా ఇచ్చారా అనే విషయంపై బృందాలు తనిఖీలు చేస్తున్నాయి.మంగళవారం మోడల్ స్పోర్ట్స్ స్కూల్, మార్కులు పరిశీలించారు.టీం హెడ్ సునందని, హర్సింగ్, సురేష్ బాబు, రాంబాబు, శ్రీనివాస్, నవీన్ కుమార్, మహా లక్ష్మీ, ప్రభావతి మరియు పాఠశాల హెచ్ ఎం యన్.చందు, ఉపాధ్యాయలు తెలుగు బాలు, హిందీ భగవాన్ దాస్, ఇంగ్లీష్ బాలు, గణితం శంకర్, ఫిజిక్స్ స్వరూప రాణి, బయలాజీ సతీష్, సోషల్ పద్మావతమ్మ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎంఇఓ కృష్ణయ్య




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన చాతకుండా హైస్కూల్ బాలురు ఈ సాహిత్, పి. శ్రీకాంత్లను లక్ష్మీదేవిపల్లి ఎంఈఓ కృష్ణయ్య అభినందించారు. వారి కృషి, ప్రతిభపై ప్రశంసలు వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు.

## వాయిదాపడ్డ స్థానాల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు - 2 చోట్ల కాంగ్రెస్‌ను వరించిన అదృష్టం

**హైదరాబాద్:**వాయిదా పడిన 11 మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగాయి. కూడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ స్థానాలను దక్కించుకు నేందుకు రాజకీయ పార్టీలు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నా యి. పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనకు దిగాయి. కోరం లేకపోవడంతో ఈరోజు కూడా 2 చోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి.ఇల్లందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా దొడ్డ కిరణ్‌మిత్ర, వైస్ ఛైర్మన్‌గా పెండేల రాజు ప్రమాణ స్వీకారం చేశారు.ఇబ్రహీపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా టేకు సుదర్శన్‌రెడ్డి ఎంపికయ్యారు. అక్కడ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది.ఇంద్రేశం మున్సిపాలిటీని బీఆర్ఎస్ దక్కించుకుంది. ఛైర్‌పర్సన్‌గా కె. ప్రమీల, వైస్ ఛైర్మన్‌గా హరీశ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావుకా గజ్‌నగర్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బీజేపీ మద్దతుతో హస్తం పార్టీ దక్కించుకుంది. కాగజ్‌నగర్ మున్సిపా లిటీ ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ చెందిన షాహిన్ సుల్తానా ఎన్నికయ్యా రు.డోర్నకల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. జనగామ, తొర్రూర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర ఉత్కంఠ మధ్య జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రెండుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బలాబ లాలు సమానంగా ఉన్నాయి. దీంతో అధికారులు లాటరీ తీశారు. లాటరీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఛైర్మన్ అభ్యర్థుల పేర్లు రావడంతో ఆ 2




మున్సిపాలిటీలూ కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. సుల్తానాబాద్ మున్సి పాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా బిరుదు కృష్ణ, వైస్ ఛైర్‌పర్సన్‌గా పుష్పలత ఎన్నిక య్యారు.జహీరాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ దక్కించుకుంది. ఛైర్మన్‌గా యూనుస్ ఎన్నికయ్యారు. ముగ్గురు స్వతంత్రులు, ఇద్దరు ఎంఐఎం సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎంపీ సురేష్ షెట్కార్ ఓటు వేశారు. కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు : తొర్రూర్ మున్సిపా లిటీ కోల్పోవడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఆందోళనకు దిగిన నేపథ్యంలో ఉద్రిక్తత తలెత్తడంతో దయాకర్ రావును నర్సింహుల పోలీస్ స్టేషన్?కు తరలించారు. మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తానేం సమాధానం చెప్పాలని కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పని చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల మధ్య ఘర్షణ కారణంగా ఎన్నిక వాయిదా వేసినట్లురిటర్నింగ్ అధికారి సతీష్ ప్రకటించారు.క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక వాయిదా పడింది.ఇరువర్గాల గొడవతో ప్రత్యేకాధికారి సతీష్ కుమార్ ఎన్నిక వాయిదా వేశారు. కోరం వచ్చినా అధికారులు ఎన్నిక నిర్వహించలేదు. ఎన్నిక చేపట్టాలని బీఆర్ఎస్ (10), సీపీఐ (4) సభ్యుల డిమాండ్ చేశారు. మంత్రి వివేక్, ఎంపీ వంశీ పార్టీ అభ్యర్థులతో కలిసి బయటకు వెళ్లారు. ఎన్నికల గదిలో బీఆర్ఎస్ సభ్యులు తమపై దురుసుగా ప్రవర్తించారని వివేక్ ఆరోపించారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోనూ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. రెండో రోజు కోరం లేకపోవడంతో అధికారులు వాయిదా వేశారు.నిన్న 105 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ల ఎన్నిక : తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో 116 పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇవాళ కూడా పలు చోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 81 కాంగ్రెస్ పార్టీ దక్కాయి. బీఆర్?ఎస్? 18 చోట్ల, బీజేపీ ఒక చోట (నారాయణపేట) గెలిచాయి. నాలుగు చోట్ల స్వతంత్రులు (ఆదిలాబాద్, భైంసా, మహబూబాబాద్, జమ్మికుంట) ఛైర్మన్ స్థానాలు దక్కించుకొంటే, మరోచోట

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు అన్నదానం




**మన మహతి న్యూస్ కొత్తగూడెం** మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా సేవలందించిన ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకుడు మూడ్ జయరాం ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి సమాజసేవ ట్రస్ట్ వద్ద వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ భూపతి శ్రీనివాస్ రావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ చేసిన సేవలను కొనియాడారు.

## తెలంగాణ జాతికి న్యాయం చేయాలనే సంకల్పం కేసీఆర్‌ను ముందుకు నడిపించింది

**హైదరాబాద్:** కేసీఆర్ తెలంగాణ కోసం జెండా ఎత్తినప్పటి పరిస్థితులను గుర్తు చేసుకుంటే కేసీఆర్ సాహసం, చరిత్ర తెలుస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేటీఆర్ తెలంగాణ భవన్‌లో జరిగిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆనాడు తెలంగాణ కోసం ఉద్యమం ప్రారంభించినప్పుడు రాష్ట్రంలో ఓ వైపు టీడీపీ, మరొక వైపు నూరేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్, మరో జాతీయ పార్టీ బీజేపీ.. మూడు బలమైన రాజకీయ శక్తులను ఢీకొనాలంటే చాలా సాహసం కావాలి. ఒక రకంగా చెప్పాలంటే సాహసం కాదు, దుస్సాహసం. మీడియా పవర్ లేదు, మనీ పవర్ లేదు, మజిల్ పవర్ లేదు, కుల బలం లేదు, ధన బలం లేదు. ఆనాడు ఉన్నదల్లా ఒక్కటే.. తెలంగాణ జాతికి న్యాయం చేయాలనే సంకల్పం, ఆ తెలంగాణ నినాదంలో ఉన్న న్యాయం, ధర్మం.. ఇది మాత్రమే కేసీఆర్‌ను మొండి ధైర్యంతో, ఉక్కు సంకల్పంతో ముందుకు నడిపించినాయి. తర్వాత జరిగిన 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం మీకు తెలుసు, కేసీఆర్ త్యాగం మీకు తెలుసు, కేసీఆర్ పోరాటం తెలుసు, కేసీఆర్ నాయకత్వంలో ప్రజలు ఉద్యమించి తెలంగాణ సాధించుకున్న తీరు కూడా ప్రజలకు తెలుసు. తదనంతరం 10 ఏళ్లు అద్భుతంగా రాష్ట్రాన్ని పరిపాలించారన్నా రు కేటీఆర్.ఆనాడు మాకు ఒకసారి ఒక సందర్భంలో అరుణ్ జైట్లీ చెప్పారు ఢిల్లీలో 'జనరల్ గా నాయకులు అయితే బెస్ట్ అజిటేటర్స్ (ఉద్యమకారులు) ఉంటారు లేదా మంచి అడ్మినిస్ట్రే టర్స్ (పరిపాలకులు) ఉంటారు. కానీ మీరు అదృష్టవంతులు అయ్యా, బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ కేసీఆరే, బెస్ట్ అజిటేటర్ కూడా కేసీఆరే. అది మీ అదృష్టం' అన్నారు. అట్లా 10 ఏళ్లు అద్భుతంగా రాష్ట్రాన్ని నడిపిన నాయకుడు కేసీఆర్, దేశానికి దిక్సూచిగా తెలంగాణను నిలిపిన నాయకుడు కేసీఆర్. కానీ ఈ మధ్యన, మరి మనం ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కొంతమంది మాట్లాడుతున్నారు. ఇష్టం వచ్చినట్టుగా మన నాయకుడిని తూలనాడుతున్నారు, ఇష్టం వచ్చినట్టుగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు.జాతి మీద, జాతి గౌరవం మీద ఎవరు పడితే వాళ్లు మాట్లాడుతా ఉన్నారు. నేను వారికందరికీ ఒకటే చెప్తా



ఉన్నాతెలంగాణ మట్టితో మమేకమైన వాడికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వాడికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి అడుగు వేసిన వాళ్లకి మాత్రమే జాతి అంటే ఏంటో తెలుస్తుంది, జాతి గౌరవం అంటే ఏంటో తెలుస్తుందన్నారు కేటీఆర్.సకల జనులు స్వరాష్ట్ర సమరంలో తెగించి కొట్లాడుతున్నప్పుడు, ప్రాణాలకు తెగించి మన నాయకుడు నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు, సమైక్యాంధ్ర వాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలవదు, నీతి తెలవదు. లాఠీ దెబ్బలు తిన్నోళ్లకు, జైళ్లకు పోయినోళ్లకు, తుపాకులకు ఎదురుపడి నిలబడ్డోళ్లకు జాతి అంటే ఏంటి..? జాతి అస్తిత్వం అంటే ఏంటో తెలుస్తది..? ఉద్యమకారుల మీదికి తుపాకులు తీసుకొని ఆ రోజు దాడికి వెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎట్లా తెలుస్తది..? రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే, ఆత్మాభిమానం అనేది ఎక్కడన్నా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏందో, జాతి చరిత్ర అంటే ఏందో తెలుస్తది. కానీ జై తెలంగాణ నినాదం ఇయ్యడానికే భయపడేటోళ్లకు, కిరాయి సర్కార్‌కు తెలంగాణ సోయి లేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలవదన్నారు.జల్, జంగల్, జమీన్ అని కొట్లాడిన కొమురం భీముడి జాతి మాది.. అడుగుతున్నారు కొంతమంది.. కేసీఆర్ ఏ జాతికి నువ్వు జాతి పిత.. ఏ జాతి అని మాట్లాడుతున్నావు..? వాడికి నేను చెప్తా ఉన్నా,ఏ జాతి అని అవాకులు చెవాకులు పేలుతున్న అల్పుడికి, అల్పులకు చెప్తా ఉన్నా రాజ్యతంత్రం నడిపిన రాణి రుద్రమ్మ జాతి మాది.జల్, జంగల్, జమీన్ అని కొట్లాడిన కొమురం భీముడి జాతి మాది. అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క సారలమ్మల జాతి మాది.కోటల మీద జెండా ఎగరేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న జాతి మాది.భూస్వాముల దోపిడీ మీద పోరాడిన దొడ్డి కొమురయ్య జాతి మాది. బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ జాతి మాది. సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ జాతి మాది. సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగరేసిన తుర్రేబాజ్ ఖాన్ జాతి మాది. ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ జాతి మాది. “నా తెలంగాణ కోటి రతనాల వీణ” అని చెప్పిన దాశరథి జాతి మాది.1952లో “గైర్ ముల్కీ గో బ్యాక్” అని నెత్తుటి త్యాగాలు చేసిన విద్యార్థి అమరవీరుల జాతి మాది.69లో కర్కశ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి 369 మంది అసువులు బాసిన యువ కిశోరాల జాతి మాది. మలిదశ ఉద్యమంలో ఢిల్లీ మెడలు వంచిన తెలంగాణ జాతి మాది. అణువణువునా ఆత్మగౌరవం తొణికిసలాడే జాతి మాది. నీతి ఉన్న, రీతి ఉన్న తెలంగాణ జాతి మాది. కానీ వాడికేం తెలుస్తది మన జాతి గురించి... వాడిలా ఢిల్లీకి సలాం కొట్టి బతికే సామంతులం మేము కాదు. నిటారుగా నిలబడ్డ వెన్నెముక ఉన్న తెలంగాణ భూమి పుత్రులం, ఆ జాతి మాది. సామంతుల జాతి కాదు స్వతంత్రుల జాతి మాది. బానిసకు ఒక బానిసకు ఒక జాతి కాదు, గిరి గీసి కొట్లాడే తెగువ ఉన్న కేసీఆర్ జాతి మాది. ఢిల్లీకి ఇస్తే ఎగిరే కీలుబొమ్మల జాతి కాదు మాది. అధిష్టానం ఆడిస్తే ఆడే తోలుబొమ్మల జాతి కాదు మాది. తెగువ ఉన్న, పౌరుషం ఉన్న భూమి పుత్రుల జాతి మాది. కిరాయి వాళ్ల పంచన చేరి కిరాయి బతుకు బతికే జాతి కాదు మాది. సోయి ఉన్న, సొంత శక్తి ఉన్న జాతి మాదని కేటీఆర్ అన్నారు.“ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత?” అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ఫైటర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. .

## పదవ తరగతి అంతర్గత మార్కులు పరిశీలన



**మన మహతి న్యూస్ పాల్వంచ రూరల్**
పాల్వంచ మండలంలోని పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన ప్రారంభమైంది. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు 8 బృందాలు ఏర్పాటయ్యాయి.ప్రతి సబ్జెక్టుకు 80 మార్కులతో పాటు ఫార్మేటివ్ పరీక్షలు, ప్రాజెక్టులు ఆధారంగా 20 ఇంటర్నల్ మార్కులు కేటాయిస్తారు. ఇవి సక్రమంగా ఇచ్చారా అనే విషయంపై బృందాలు తనిఖీలు చేస్తున్నాయి.మంగళవారం మోడల్ స్పోర్ట్స్ స్కూల్, మార్కులు పరిశీలించారు.గురుకుల పాఠశాల కిన్నెరసానిలో టీం హెడ్ విజయ లక్ష్మీ,ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్,అరుణ, పద్మ,బాలు, వీరు,సతీష్ విజయ లక్ష్మీ, కామేశ్వరి, ఉపాధ్యయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక రద్దు : హైకోర్టు స్టేతో మారిన సమీకరణాలు

**రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి17 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. చైర్మన్ ఎన్నిక ప్రక్రియ దాదాపు పూర్తయిన తరుణంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులతో ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అదృశ్యం కావడమే ఈ ఎన్నిక వాయిదాకు కారణంగా తెలుస్తోంది. తన తండ్రిని ఎవరో కిడ్నాప్ చేశారని యాదగిరి కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని ఎల్లుండి తమ ముందు హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి వరకు చైర్మన్




ఎన్నికపై స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.కౌన్సిల్ హాల్లో అనూహ్య పరిణామాలు..ఒకవైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే, ఇబ్రహీంపట్నం కౌన్సిల్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్‌కి చెందిన టేకుల సుదర్శన్ రెడ్డిని 15 మంది కౌన్సిలర్లు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ ఎన్నిక శుక్రవారానికి వాయిదా పడింది. ఈ క్రమంలో కిడ్నాప్ అయ్యారని భావించిన కౌన్సిలర్ యాదగిరి.. ఎన్నిక ప్రక్రియ ముగిసిన వెంటనే అనూహ్యంగా కౌన్సిల్ హాల్లో ప్రత్యక్షమయ్యారు. సరిగ్గా చైర్మన్ పేరును అధికారికంగా ప్రకటించాల్సిన సమయంలో హైకోర్టు స్టే ఉత్తర్వులు అందడంతో అధికారులు ఇబ్రహీంపట్నం ఎన్నికను నిలిపివేశారు.

## తిమ్మక్కపల్లిలో 'కనువిప్పు'



**రాయపోల్, ఫిబ్రవరి 17 :** రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో 'కనువిప్పు' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తోగుట సీఐ లతీఫ్, ఎస్సై మానస గ్రామస్థులకు కీలక సూచనలు చేశారు. సీఐ లతీఫ్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ మోసాలు, మరియు సామాజిక రుగ్మతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావు కంటతడి లాటరీలో కాంగ్రెస్‌కు వరించిన అదృష్టం!

**తొర్రూరు :** తెలంగాణలోని తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక నేడు (ఫిబ్రవరి 17, 2026) తీవ్ర ఉత్కంఠ మధ్య ముగిసింది. హోరాహోరీగా సాగిన ఈ రాజకీయ పోరులో అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. తన రాజకీయ ఇలాకాగా భావించే తొర్రూరులో మున్సిపాలిటీ చేజారడంతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టుకున్నారు.బలాబలాలు సమానం -- లాటరీతో నిర్ణయంతొర్రూరు మున్సిపాలిటీలోని మొత్తం 16 వార్డులకు గాను బీఆర్ఎస్ 9 వార్డుల్లో, కాంగ్రెస్ 7 వార్డుల్లో విజయం సాధించాయి. అయితే, కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్-అఫీషియో ఓట్లు తోడవడంతో కాంగ్రెస్ బలం 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు 9-9తో సమానం కావడంతో అధికారులు లాటరీ పద్ధతిని ఆశ్రయించారు. అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్‌ను వరించడంతో ఆయన చైర్మన్‌గా ఎంపికయ్యారు.ఎర్రబెల్లి



భావోద్వేగం -- పోలీసుల అరెస్ట్ఈ ఫలితం వెలువడిన వెంటనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ కడియం కావ్యకు ఇక్కడ ఎక్స్-అఫీషియో ఓటు హక్కు లేదని, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారని ఆయన ఆరోపించారు.మరోవైపు.. తొర్రూరు మున్సిపల్ ఆఫీస్ దగ్గర బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో మెంబర్‌గా అనర్హురాలంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ తమను బెదిరించారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు.కంటతడి: “రేయింబవళ్లు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలి?” అంటూ మీడియా సాక్షిగా ఆయన ఏడ్చేశారు.అరెస్ట్: ఎన్నికల కేంద్రం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళనకు దిగడంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని నర్సింహులుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మన మహతి న్యూస్

బుధవారం, ఫిబ్రవరి 18, 2026

manamahatinews.com

# గిగ్ వర్కర్లను కేంద్రం పట్టించుకోవడం లేదు

**న్యూ ఢిల్లీ:** గిగ్ వర్కర్ల (డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు)ను పట్టించు కోడవంలో కేంద్రం విఫలమైందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. గిగ్ వర్కర్ల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. కేంద్రం, వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు వారికి జరుగుతున్న అన్యాయాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నాయని మండిపడ్డారు. గిగ్ వర్కర్ల కోసం బలమైన చట్టాలు లేవని, వారికి సామాజిక భద్రత లేదని, గిగ్ కంపెనీలకు ఎటువంటి జవాబుదారీతనం లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ మేరకు రాహుల్ గాంధీ తన ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. అయితే ఆయన కొన్నిరోజుల క్రిత 'జన్ సంసద్' లో గిగ్ వర్కర్ల ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఆ వీడియోను తాగా పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ వేదికగా కేంద్రం విమర్శలు గుప్పించారు.గిగ్ వర్కర్లకు స్థిరమైన ఆదాయం లేదని, వారికి కనీస వైద్య సౌకర్యాలు లేదా ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రత కల్పించడంలో కంపెనీలు విఫలమవుతున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ముఖంగా మహిళా గిగ్ వర్కర్లు మరింత దోపిడీకి గురవుతున్నారన్నారు. వారికి ఆర్థిక భద్రతతో పాటు కనీస గౌరవం, రక్షణ కూడా కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగంలో పనిచేసే వారిలో మెజారిటీ కార్మికులు దళిత, గిరిజన వర్గాలకు చెందినవారే అని, అందుకే ఈ వ్యవస్థలో కుల వివక్ష, అణచివేత వంటి రుగ్మతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాహుల్ వివరించారు.'గిగ్ వర్కర్ల కోసం




నమూనా'కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణలో గిగ్ వర్కర్ల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందిస్తున్నట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ రాష్ట్రాల్లో అమలు చేసే చట్టాలను ఒక 'మోడల్ లీగల్ ఫ్రేమ్‌వర్క్'గా మలచి, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రతతో పాటు కనీస వేతనాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని జుయన స్పష్టం చేశారు."కొద్దిరోజుల క్రితం 'జన్ సంసద్' కార్యక్రమంలో గిగ్ వర్కర్ల ప్రతినిధి బృందంతో సమావేశమయ్యా. కార్మికులకు నిజమైన ప్రయోజనం చేకూరాలంటే ప్రభుత్వమే బాధ్యతాయుతమైన, బలమైన చర్యలు తీసుకోవడం అత్యవసరమని ఆ చర్చ ద్వారా స్పష్టమైంది. ప్రస్తుతం గిగ్ వర్కర్లకు స్థిరమైన ఆదాయం గానీ, సామాజిక భద్రత గానీ లేదు. కనీసం వైద్య సదుపాయాలు, ఇన్సూరెన్స్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా వారికి అందడం లేదు. దీనివల్ల వారి వ్యక్తిగత జీవితం అస్తవ్యస్థమవుతోంది. కనీస గౌరవం కూడా వారికి లభించడం లేదు. మహిళా గిగ్ వర్కర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి అండగా నిలవాల్సింది పోయి, వారు చేస్తున్న శ్రమకు దక్కాల్సిన గౌరవాన్ని కూడా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గిగ్ వర్కర్ల హక్కులను కాపాడేందుకు తమ పార్టీ ఒక 'నమూనా'ను రూపొందిస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు పని చేస్తున్నాయి. దీనిని భవిష్యత్తులో కాంగ్రెస్ దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు -- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీతెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫారమ్ వర్కర్స్ బిల్లు 2025' ముసాయిదాను ఇప్పటికే సిద్ధం చేసింది. దీనిపై ప్రస్తుతం భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుగుతున్నాయి. కర్ణాటకలో కూడా గిగ్ వర్కర్లకు ఉచిత బీమా కల్పించే పథకాన్ని ఇప్పటికే ప్రారంభించారు. ఈ రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను కలిపి ఒక జాతీయ స్థాయి పాలసీని కాంగ్రెస్ రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అందిస్తున్న '10 నిమిషాల డెలివరీ' సేవలను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) స్వాగతించింది. డెలివరీ సిబ్బంది ప్రాణాలకు, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం సరైన సమయంలో తీసుకున్నదని సీఏఐటీ పేర్కొంది.

# కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం పార్టీకి గుర్తును కేటాయించిన ఈసీ

**ఢిల్లీ :** లోకనాయకుడు కమల్ హాసన్ నేతృత్వంలోని 'మక్కల్ నీది మ య్యం' (ఎంఎన్ఎం) పార్టీకి భారత ఎన్నికల సంఘం తీపి కబురు అందించింది. ఆ పార్టీ గతంలో పోటీ చేసిన 'టార్చ్ లైట్' గుర్తును తిరిగి కేటాయిస్తూ మంగళవారం అధికారిక నోటిఫికేషన్ విడ దల చేసింది. ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్య ంలో.. పార్టీ కోరుకున్న గుర్తు దక్కడం ఎంఎన్ఎం శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.పుదుచ్చేరి బరిలో టార్చ్ లైట్ మార్క్‌ము ఖ్యంగా పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం అభ్యర్థులు అన్ని నియోజక వర్గాల్లో ఇదే గుర్తుతో బరిలోకి దిగనున్నారు. గుర్తింపు పొందని రాజకీయ పార్టీలు తమకు కావలసిన గుర్తుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఇటీవల సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎంఎన్ఎం ప్రతినిధులు ఢిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయాన్ని సందర్శించి.. తమ ప్రాధాన్యత క్రమంలో పది గుర్తుల జాబితాను సమర్పించారు. అందులో మొదటి



ప్రాధాన్యతగా ఉన్న 'టార్చ్ లైట్' గుర్తునే కమిషన్ ఖరారు చేసింది.తమిళనాడులోనూ ఇదే గుర్తుతో పోటీ!పుదుచ్చేరితో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మక్కల్ నీది మయ్యం ఇదే గుర్తుపై పోటీ చేయనుంది. 2018లో అవినీతి రహిత పాలనే ధ్యేయంగా కమల్ హాసన్ ఈ పార్టీని స్థాపించారు. గతంలో జరిగిన లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లోనూ టార్చ్ లైట్ గుర్తుపైనే పార్టీ అభ్యర్థులు పోటీ చేసి, గణనీయమైన ఓట్లు సాధించారు. మధ్యలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల గుర్తు మారుతుందేమో అన్న ఆందోళన ఉన్నప్పటికీ.. ఇప్పుడు అదే గుర్తు ఖరారు కావడంతో పార్టీ గుర్తును ప్రచారం చేయడం సులభతరం కానుంది.ఎన్నికల బరిలో కమల్ వ్యూహంప్రస్తుతం తమిళనాడు, పుదుచ్చేరి రాజకీయాల్లో కూటమి సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో తన సొంత గుర్తుతో బరిలోకి దిగడం ద్వారా పార్టీ ప్రత్యేకతను చాటుకోవాలని కమల్ హాసన్ భావిస్తున్నారు. ఈ గుర్తు కేటాయింపుతో ఎంఎన్ఎం అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. అవినీతిపై వెలుగులు నింపే సాధనంగా 'టార్చ్ లైట్'ను బలంగా తీసుకువెళ్లాలని కమల్ పిలుపునిచ్చారు.

# ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు బిల్‌గేట్స్ రాక ఖరారు- స్వయంగా వెల్లడించిన ఆయన అధికార ప్రతినిధి

**న్యూ ఢిల్లీ:**ఎప్‌స్టీన్ ఫైల్స్ వివాదంలో ఇరుకున్న మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ భారత్‌లో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు రారనే ఊహాగానాలకు తెరపడింది. బిల్ గేట్స్ ఈ సమ్మిట్‌కు హాజరవుతారని, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్? ప్రకా రం తన ప్రసంగాన్ని ఇస్తారని, ఆయన ప్రతినిధి మంగళవారం స్పష్టం చేశారు.ఇంతకు ముందు ఈ భారీ ఈవెంట్?కు సంబంధించిన 'గ్లోబల్ విజనరీస్?' జాబితాలో బిల్? గేట్స్ పేరు లేకపోవడం, ఆయన ఈ సమ్మిట్?కు రారనే వార్తలు వచ్చాయి. అంతేకాదు ఎప్?స్టీన్ ఫైల్స్? వివాదం వేళ, అనివార్య కారణాల వల్ల గేట్స్ ఈ సమ్మిట్?లో భాగం కావడం లేదని ప్రభుత్వ వర్గాలు కూడా వెల్లడించాయి. దిల్లీ వేదికగా ఫిబ్రవరి 19, 20 తేదీల్లో జరగనున్న కీలక సెషన్లలో బిల్‌గేట్స్ పాల్గొనరని తెలిపాయి. కానీ, తాజాగా ఆయన ప్రతినిధి ఇచ్చిన వివరణతో ఈ ఊహాగానాలు పూర్తిగా తెరపడింది.ఫిబ్రవరి 16వ తేదీనే 'ఇండియా - ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026' మొదలైంది. సదస్సు అధికారిక వెబ్‌సైట్‌లో కీలకోపన్యాసం ఇవ్వనున్న వక్తల జాబితాలో తొలుత బిల్‌గేట్స్ పేరును ప్రదర్శించారు. తాజాగా మంగళవారం (ఫిబ్రవరి 17) ఉదయం నుంచి ఏఐ సదస్సు వెబ్‌సైట్‌లో బిల్‌గేట్స్ పేరు కనిపించలేదు. దీనితో ఆయన రాకపై



పలు ఊహాగానాలు వెలువడ్డాయి.ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్‌గేట్స్ పేరు : నెటిజన్లు ఫైర్ఇటీవలే (ఫిబ్రవరి 16న) భారత పర్యటన అనంతరం నెటిజన్లు బిల్‌గేట్స్‌పై విమర్శలు గుప్పించారు. సంచలన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ స్కామ్‌తో ముడిపడిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్‌గేట్స్ పేరు ఉండటంపై వారు ఫైర్ అయ్యారు. తన ప్రోడక్ట్స్‌కు ఇండియాను ఒక ల్యాబ్‌లా బిల్‌గేట్స్ వాడుకుంటున్నారని వ్యాఖ్యలు చేశారు. ఈ కారణం వల్లే భారత్‌లో జరుగుతున్న ఏఐ సదస్సుకు హాజరుకావొద్దని బిల్‌గేట్స్ నిర్ణయించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఏఐ సదస్సుకు హాజరయ్యే అంశానికి సంబంధించిన ప్రణాళికను బిల్‌గేట్స్ ఎందుకు మార్చుకున్నారనే అధికారిక కారణాలతో ఇప్పటివరకైతే ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు.బిల్‌గేట్స్‌కు డ్రగ్స్ ఇచ్చానన్న ఎప్‌స్టీన్(ప్రపంచ ప్రఖ్యాత గేట్స్ ఫౌండేషన్‌కు అధిపతిగా బిల్‌గేట్స్ వ్యవహరిస్తున్నారు. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుల్లో ఆయన ఒకరు. అమెరికాలో సంచలనం రేపిన సెక్స్ స్కాం సూత్రధారి జెఫ్రీ ఎప్‌స్టీన్ 2019లో జైలులో అనుమానాస్పద స్థితిలో చనిపోయాడు. జెఫ్రీ నుంచి అమెరికా జాతీయ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ సేకరించిన ఆధారాలను విడతల వారీగా అమెరికా న్యాయశాఖ విడుదల చేస్తోంది. ఇటీవలే మరిన్ని కీలక డాక్యుమెంట్లను విడుదల చేశారు. గతంలో విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోనూ బిల్‌గేట్స్ పేరు, ఫొటోలు ఉన్నట్లు వెల్లడైంది. జెఫ్రీ ఎప్‌స్టీన్‌ను బిల్‌గేట్స్ పలుమార్లు కలిశారనే ప్రస్తావన ఆ ఆధారాల్లో ఉంది. రష్యన్ బాలికలతో సెక్స్ అనంతరం శారీరక బలహీనతలు తలెత్తకుండా బిల్‌గేట్స్‌కు డ్రగ్స్‌ను ఇచ్చానని ఒక డాక్యుమెంట్‌లో జెఫ్రీ ఎప్‌స్టీన్ రాసిపెట్టాడు. అయితే ఈ అన్ని ఆరోపణలను గేట్స్ బలంగా ఖండించారు.అవన్నీ అబద్ధాలు : ఆరోపణలను ఖండించిన బిల్‌గేట్స్‌తనపై వచ్చిన ఆరోపణలన్నీ అసంబద్ధమైనవని, అవాస్తవమైనవని ఇటీవలే ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ స్పష్టం చేశారు.

# రాహుల్ గాంధీ వల్లే నాకు సీఎం పదవి రాలేదు

**అసోం :**కాంగ్రెస్‌పై అసోం ముఖ్యమంత్రి హిమంశ బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 2014లో తాను ముఖ్యమంత్రి కాకపోవడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీనే కారణమని ఆరోపించారు. ఆనాడు 58 మంది పార్టీ ఎమ్మెల్యేలు తనకు సపోర్ట్ చేశారని, ఆ సమయంలో అప్పటి కాంగ్రెస్? అధ్యక్షురాలు సోనియా సీఎంగా ప్రమాణ స్వీకారానికి తేదీని నిర్ణయించుకోవాలని చెప్పినట్లుగా హిమంత పేర్కొన్నారు. కానీ, రాహుల్ జోక్యంతో తనకు ఆనాడు ఆ పదవి రాలేదని ఆరోపించారు.ఈ సందర్భంగా మంగళవారం అసోం రాష్ట్ర శాసనసభలో జరిగిన మంత్రివర్గ సమావేశ అనంతరం హిమంత విలేకరులతో మాట్లాడారు. "2014 ఎన్నికల సమయంలో సోనియా గాంధీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు తేదీని నిర్ణయించమని నన్ను అడిగారు. అయితే, కామాఖ్య ఆలయంలో అంబూబాచి మేళా



తర్వాత ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పాను. కానీ, ఆ సమయంలో అమెరికాలో ఉన్న రాహుల్ గాంధీ పార్టీ నాయకులకు ఫోన్ కాల్స్ చేశారు. ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డాను. కానీ, తర్వాత నాకు ఓ ఆలోచన వచ్చింది. ఒకవేళ నేను కాంగ్రెస్‌లోనే ఉండి ఉంటే నాకు ఏదైతే లభించేదో, అంతకంటే ఎక్కువే ఆ దేవుడు నాకు ఇచ్చాడు. బీజేపీలో చేరి ముఖ్యమంత్రి అయ్యాను. సనాతన ధర్మానికి సేవ చేసే అవకా శాన్నీ పొందాను. ఒకవేళ నేను కాంగ్రెస్‌లో ఉండి ఉంటే అది సాధ్యం అయ్యేది కాదు. కాబట్టి జీవితంలో ఏమి జరిగినా అది మన మంచికేనని నేను తాను ఎప్పుడైనా ఒక పుస్తకం రాస్తే ఈ పరిణామాల గురించి వివరిస్తానని ఆయన తెలిపారు.అసోం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు!ఇదిలా ఉండగా, 2011 అసెంబ్లీ ఎన్నికల తర్వాత అసోం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు తలెత్తా యి. అప్పటివరకు రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న తరుణ్ గొగొయికి మరోసారి కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అప్పటివరకు, ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించిన హిమంత బిశ్వ శర్మకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకపోవడంతో ఆయన అసంతృప్తి చెందారు.

# ఏప్రిల్ మొదటి వారంలో అస్సాం అసెంబ్లీ ఎన్నికలు

**గువాహటి:** అస్సాం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ మొదటి వారంలో జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకే విడతలో పోలింగ్ జరగనున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఇంకా తేదీలను ప్రకటించనప్పటికీ మార్చి రెండో వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశాలున్నాయి. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీ గడువు 2026 మే 20వ తేదీతో ముగియనుంది. ఆ తేదీకి ముందే తాజా ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది.అస్సాం ఎన్నికల్లో పోటీ ప్రధానంగా అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. అస్సాంలో వరుసగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బీజేపీ ఉంది. అయితే ఒకప్పుడు తమకు కంచుకోటగా ఉన్న రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పావులు కదుపుతోంది. పార్టీ అగ్రనేతల పర్యటనలను ఖరారు చేస్తూ ముందస్తు ప్రచారాన్ని కూడా మొదల ు పెట్టింది.బీజేపీ సీఎం అభ్యర్థిగా హిమంతపార్టీ నుంచి రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న హిమంత బిశ్వా శర్మను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటించే అవకాశాలు బలంగా ఉన్నాయి. రాష్ట్రంలో హిమంత బిశ్వా శర్మకు ఉన్న పాపులారిటీ, అట్టడుగు స్థాయి వర్గాల్లో ఆయనకు గట్టిపట్టు ఉండటం పార్టీ విజయావకాశాలను మెరుగు పరుస్తుందని అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అస్సాంలో ఎన్నికల ప్రచార ప్లాన్‌ను కూడా బీజేపీ ఖరారు చేసినట్టు చెబుతున్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రముఖులు రాష్ట్రవ్యాప్తంగా పలు ర్యాలీల్లో పాల్గొననున్నారు.

# మొహాలీ స్కూళ్లు, ఫోర్టిస్ ఆస్పత్రికి బాంబు బెదిరింపులు

**చండీఘడ్:** పంజాబ్‌లోని మొహాలీలో ఉన్న కొన్ని స్కూళ్లు, ఆస్పత్రులకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఫోర్టిస్ ఆస్పత్రికి కూడా బెదిరింపు వచ్చినట్లు తెలిసింది. దీంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ఫోర్టిస్ ఆస్పత్రిలో ప్రస్తుతం అత్యవసర విభాగం మాత్రమే పనిచేస్తున్న ట్లు అధికారులు చెప్పారు. నగరంలోని అన్ని స్కూళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఫోర్టిస్ ఆస్పత్రిలో సీఎం భగవంత్ మాన్ సోమవారం చికిత్స కోసం చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ భద్రతను పెంచారు. హెల్త్ ఫెసిలిటీ నుంచి డిశ్చార్జ్ అయిన కొన్ని గంటల్లోనే మళ్లీ ఆయన ఆస్పత్రిలో చేరారు.బుధవారం మొహాలీలోని 16 స్కూళ్లకు



బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో స్కూళ్ల నుంచి విద్యార్థుల్ని తరలించారు. అయితే ఎటువంటి అనుమానాస్పద పేలుడు పదార్థాలు లభించలేదు. ఇటీవల చండీఘడ్, అమృత్‌సర్, జలంధర్, పాటియాలా, హర్యానా స్కూళ్లకు కూడా బెదిరింపులు వచ్చాయి. అవన్నీ నకిలీ బెదిరింపులు అని నిర్ధారించారు. ఖలిస్తాన్ నేషనల్ ఆర్మీ పేరుతో బాంబు బెదిరింపులు వచ్చాయి.

# ఏఐ సమ్మిట్‌లో గందరగోళం.. క్షమాపణలు చెప్పిన కేంద్ర ఐటీ మంత్రి

**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ ఐటీ సదస్సు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సు సోమవారం ప్రారంభమైంది. అయితే, ఈ సదస్సులో సోమవారం చాలా గందరగోళం తలెత్తింది. దీంతో అతిథులు చాలా ఇబ్బందిపడ్డారు. ఈ అంశంపై కేంద్ర ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. అతిథులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెప్పారు. సదస్సు నిర్వహణ విషయంలో తమ ప్రభుత్వం




సానుకూల, విశాల దృక్పథంతో ఉందన్నారు. ఎవరు, ఎలాంటి సలహాలు ఇచ్చినా స్వీకరిస్తామన్నారు."ఇది ప్రపంచంలోనే తొలి, అతిపెద్ద ఏఐ సదస్సు. దీనికి వస్తున్న స్పందన అద్భుతం. ఇప్పుడు నిర్వహణ చాలా బాగుంది. నిన్న జరిగిన గందరగోళానికి క్షమాపణలు. ఇంకా ఎవరైనా, ఏదైనా సమస్య ఎదుర్కొంటే నిరభ్యంతరంగా చెప్పొచ్చు. మీరు సదస్సును మరింత ఎక్కువ ఆస్వాదించేలా చర్యలు తీసుకుంటున్నాం. నిన్నటి నుంచి వార్ రూమ్ కూడా ఏర్పాటు చేశాం. రాత్రి పగలు కష్టపడుతున్నాం" అని అశ్విని వైష్ణవ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'ను ఈ నెల 16 నుంచి 20 వరకు నిర్వహిస్తోంది. పలు అంతర్జాతీయ ఏఐ, టెక్ కంపెనీలకు చెందిన సీఈవోలు, ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటున్నారు. దేశ, విదేశాలకు చెందిన అతిథులు భారీ సంఖ్యలో వస్తున్నారు. స్టార్టప్ కంపెనీల సీఈవోలు, ఔత్సాహికులు పాల్గొంటున్నారు. ఈ స్థాయిలో ఏఐ సదస్సు నిర్వహించడం ప్రపంచంలోనే ఇదే తొలిసారి. దీంతో ఈ సదస్సు సాధించే ఫలితాలపై ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అయితే, సదస్సు నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. చాలా మంది అతిథులు ఈ అంశంలో నిర్వాహకులపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు.తమకు సరైన గైడెన్స్ ఇచ్చే వారే కరువయ్యారన్నారు. సెక్యూరిటీ చెకప్‌లు కూడా అతిగా చేస్తున్నారు. దీంతో చాలా సేపు క్యూలో వేచి ఉండాల్సి వస్తోంది. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. చాలా మంది డెలిగేట్స్ సమయానికి ఈవెంట్‌కు చేరుకోలేకపోయారు. సెక్యూరిటీ పేరుతో కొన్ని చోట్లు ముందుగా ఏర్పాటు చేసిన స్టాళ్లను కూడా తీసేశారు. కొన్ని చోట్ల చోరీలు కూడా జరిగాయి. ఇలాంటి అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొన్నట్లు అతిథులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్వాహకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంతోవ్యయ ప్రయాసలకోర్చి వస్తే సరైన సౌకర్యాలు లేవని మండిపడుతున్నారు. ఈ సదస్సుకు తొలి రోజు 70,000 మంది అతిథులు హాజరైనట్లు అంచనా.

# పెరిగిన భరత్ పవర్ వీసా లేకుండా 56 దేశాలు తిరగొచ్చు

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ ప్రయాణాలు చేసే భారతీయులకు ఒక గుడ్ న్యూస్. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను వెల్లడించే హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2026 నివేదిక విడుదలైంది. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో భారత పాస్‌పోర్ట్ తన సత్తా చాటుతూ గత ఏడాది కంటే 10 స్థానాలు ఎగబాకి 75వ స్థానానికి చేరుకుంది. ఫిబ్రవరి 2026 లెక్కల ప్రకారం, భారతీయ పర్యాటకులు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 56 దేశాలకు ఎటువంటి ముందస్తు వీసా




లేకుండానే ప్రయాణించవచ్చు.వీసా అవసరం లేని 56 దేశాల జాబితాభారత పాస్‌పోర్ట్ ఉన్నవారు ఆసియా, ఆఫ్రికా, కరేబియన్ ఇంకా ఓషియానియాలోని పలు దేశాలకు వీసా రహిత ప్రవేశం, వీసా-ఆన్-అరైవల్ లేదా ఇ-వీసా సౌకర్యంతో వెళ్లవచ్చు. ఆ దేశాల వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.1. వీసా రహిత ప్రవేశం ఈ దేశాలకు వెళ్ళడానికి ఎటువంటి వీసా దరఖాస్తు అవసరం లేదు, కేవలం పాస్‌పోర్ట్ ఉంటే సరిపోతుంది:ఆసియా: భూటాన్, కజకిస్తాన్, మకావో, మలేషియా, నేపాల్.ఆఫ్రికా: అంగోలా, మారిషస్, రువాండా, సెనెగల్.కరేబియన్: బార్బడోస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, డొమినికా, గ్రెనడా, హైతీ, జమైకా, మోంట్సెరాట్, సెయింట్ విన్సెంట్ మరియు గ్రెనడిన్స్, ట్రినిడాడ్ మరియు టొబాగో.ఓషియానియా: కుక్ దీవులు, ఫిజి, కిరిబాటి, మైక్రోనేషియా, నియు, వనువాటు.2. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ హెన్లీ ఇండెక్స్ ప్రకారం, సింగపూర్ 192 దేశాలకు వీసా రహిత ప్రవేశం కల్పిస్తూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌గా తన అగ్రస్థానాన్ని నిలుపుకుంది.రెండవ స్థానం: జపాన్, దక్షిణ కొరియా (187 దేశాలు).మూడవ స్థానం: స్వీడన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (186 దేశాలు). అగ్రరాజ్యాలు: యునైటెడ్ కింగ్‌డమ్ 7వ స్థానంలో, అమెరికా 10వ స్థానంలో నిలిచాయి.భారత ప్రభుత్వం చేపడుతున్న దౌత్యపరమైన కృషి వల్ల అంతర్జాతీయంగా భారత పాస్‌పోర్ట్ విలువ పెరుగుతోంది. ఇది పర్యాటకులకు మాత్రమే కాకుండా, విదేశాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మరియు వ్యాపారవేత్తలకు కూడా ఎంతో మేలు చేయనుంది.

# బంగ్లాదేశ్ ఎన్నికల్లో తారిక్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్పీ ఘన విజయం సాధించడంతో కొత్త

**బంగ్లాదేశ్ :**ప్రభుత్వం కొలువుదీరబోతుంది. దీంతో ఇప్పటి వరకూ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ఉన్న మహమ్మద్ యూనస్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జాతినుద్దేశించి చివరి ప్రసంగం చేశారు. అయితే, ఇప్పుడు కూడా యూనస్ భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కారు. ఈశాన్య రాష్ట్రాలైన సెవెన్ సిస్టర్స్ గురించి అతడు ప్రస్తావించి కవ్వింపులకు దిగాడు. జులై 2024 ఉద్యమంతో షేక్ హసీనా పదవికి రాజీనామా చేసిన తర్వాత .. మహమ్మద్ యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. కానీ, ఈ ఏడాదిన్నరలో మైనారిటీలపై దాడులు సహా శాంతిభద్రతల సవాళ్లను ఎదుర్కొవడంలో దారుణంగా విఫలమయ్యారు.'విశాల సముద్రతీరం కేవలం మాకు భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. ఇది ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానానికి బంగ్లాదేశ్‌కు ఉన్న మార్గం.. భూటాన్, నేపాల్, సెవెన్ సిస్టర్స్‌తో కలిసి ఈ ప్రాంతం గొప్ప ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉంది" అని యూనస్ వ్యాఖ్యానించారు. భారత్ పేరును పరోక్షంగా ప్రస్తావించి, ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్‌తో కలిపి ఓ సబ్-రీజియన్‌గా పేర్కొనడం రెచ్చగొట్టే చర్యేనని స్పష్టంగా తెలుస్తోంది.యూనస్ తన ప్రసంగంలో జాతీయవాదాన్ని ఎత్తుకున్నారు. "విదేశాంగ విధానంలో సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యం తిరిగి లభించాయి.. ఇకపై ఇతరుల మనల్ని మార్గనిర్దేశం చేయలేరు" అని పదే పదే నొక్కి చెప్పారు. ఇది సర్వసాధారణమే అయినప్పటికీ.. వీటిని లోతుగా విశ్లేషిస్తే ఢాకాకు అత్యంత ప్రభావవంతమైన పొరుగు దేశమైన భారత్‌నే టార్గెట్ చేసుకున్నారనేది అర్థమవుతుంది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com